సాక్షి
ఏలూరు

బుధవారం ¡ 4 ¡ డిసెంబర్ ¡ 2024



దొంగల హల్‌చల్

నూజివీడు పట్టణంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. ఎంప్లాయిస్ కాలనీలో సోమవారం అర్ధరాత్రి ఒక ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. 8లో ▸



లక్ష్యం మేరకు చేపనారు ఉత్పత్తి

చేపనారు ఉత్పత్తిలో రాష్ట్రంలోనే పేరొందిన బాదంపూడి ప్రభుత్వ మత్స్య కేంద్రంలో ఈ ఏడాది లక్ష్యం మేరకు చేపనారు ఉత్పత్తి చేశారు. 8లో ▸



అంతర్రాష్ట్ర నేరస్తుడి అరెస్టు

ప్రకాశం జిల్లాలో అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్ట్ చేశారు. ఇతనిపై విశాఖపట్నం, గుంటూరు, పశ్చిమ గోదావరి ప్రాంతాల్లో 20 కేసులు నమోదయ్యాయి. 8లో ▸

న్యూస్‌రీల్

అన్ని రంగాల్లో రాణించాలి



విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో కేక్ కట్ చేస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్): విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు దొండపాడులోని జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, విభిన్న ప్రతివంతుల సహాయ సంచాలకుడు బి.రామ్ కుమార్ పాల్గొన్నారు. కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ.. అందరితో సమానంగా విద్యను అభ్యసించాలని, చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయసేవా కార్యకర్తల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (టూటౌన్): న్యాయ సేవా కార్యకర్తలుగా(పారా వాలంటీర్లు) పనిచేసేందుకు ఆసక్తి గల వారు ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ పురుషోత్తం కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు న్యాయ సలహాలతో పాటు, వారికి తగు న్యాయం చేయాలనే ఆలోచన ఉన్న ఔత్సాహికులు, పదోతరగతి పాసై సిద్ధంగా ఉన్నవారు పారా వాలంటీర్లగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, మూడు పాస్ పోర్టు సైజు ఫొటోలు, ఫోన్ నెంబరుతో పాటు నిర్ణీత దరఖాస్తును పూర్తి చేసి ఈ నెల 16వ తేదీ లోపు ఏలూరు కోర్టు పరిధిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో అందజేయాలన్నారు.

దివ్యాంగుల్లో మనోధైర్యం నింపాలి

ఏలూరు (మెట్రో): విభిన్న ప్రతిభావంతులను అందరితో సమానంగా భావించి వారిలో మనోధైర్యం నింపాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులలో సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ టాలెంట్ ఉంటుందని, దాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఏఎన్ఎంలకు ఇతర పనులు అప్పగించొద్దు

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ పనులు కాకుండా ఇతర విధులను అప్పజెప్పవద్దని కోరుతూ ఏపీ ఎన్జీవోస్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు కోరారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భాను ప్రతాప్‌కు వినతి పత్రం అందజేశారు.

పలువురు జడ్జిల బదిలీ

ఏలూరు (టూటౌన్): రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది సీనియర్ సివిల్ జడ్జిలను బదిలీ చేశారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో ఇద్దరు జడ్జిలను బదిలీ చేయగా భీమవరంలో ఖాళీగా ఉన్న స్థానంలో కొత్తగా జడ్జిని నియమించారు. ఏలూరులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎస్.వాసుదేవ్‌ను అనకాపల్లి సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. భీమవరం సివిల్ జడ్జిగా కృష్ణా జిల్లా గుడివాడలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎంఎస్ సుధారాణిని నియమించారు. నూజివీడులో ప్రిన్సిపల్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న కె.హరిబాబును గుంటూరుకు బదిలీ చేశారు.

టీడీపీ నేతపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: గురుకులంలో సీట్లు ఇప్పిస్తానని మోసగించిన టీడీపీ నేతపై కేసు నమోదైంది. నారాయణపురం పంచాయతీ గుళ్లపాడుకు చెందిన పెదపాటి రమేష్‌బాబు కుమారుడికి తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులోని గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పిస్తానని తిమ్మాపురానికి చెందిన టీడీపీ నేత కొత్తపల్లి సుబ్బారావు రూ.15 వేలు తీసుకున్నాడు. అడ్మిషన్ ఇప్పించకుండా మోసగించాడని రమేష్‌బాబు గతనెల 29న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదేరోజు పోలీసులు దానిపై కేసు నమోదు చేశారు. నిందితుడు టీడీపీ నేత కావడంతో కేసు విషయం బయటకు రాలేదు. సోమవారం కేసు నమోదు వెలుగుచూసింది.

సచివాలయ వ్యవస్థపై కుయుక్తులు

- కంప్యూటర్లు, యూపీఎస్‌లు, బ్యాటరీల మరమ్మతులపై శీతకన్ను
- పనిచేయని ప్రింటర్లతో సిబ్బంది అగచాట్లు
- నిర్వహణ ఖర్చులు పూర్తిగా నిలిపివేసిన వైనం
- పన్నుల ఆన్‌లైన్ పేరుతో సిబ్బందిపై ఒత్తిడి



ఏలూరులోని శనివారపు పేట వార్డు సచివాలయం

ఏలూరు (మెట్రో): సచివాలయ వ్యవస్థను నీరుగార్చేందుకు కూటమి సర్కారు కుయుక్తులకు పాల్పడుతోంది. గత ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో సేవలందించిన ఈ వ్యవస్థను ప్రజల దూరం చేసేలా పావులు కదుపుతోంది. గత ప్రభుత్వంపై ఉన్న అక్కసుతో రూ.కోట్లు పెట్టికొనుగోలు చేసిన యంత్రాలపై కనీస దృష్టి కేంద్రీకరించకుండా మూలన పడేస్తున్నారు. అలాగే గ్రామ స్థాయిలో ప్రజలకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయాలకు కనీస అవసరాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సేవ చేయడంలో గ్రామ సచివాలయాలు ముందువరుసలో ఉండేవి. ప్రస్తుతం దీనికి విరుద్ధంగా పరిపాలన సాగుతుంది.

యంత్రాలు పనిచేయక ఇక్కట్లు

ప్రస్తుతం ఆ కంప్యూటర్లు మూలనపడుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,165 సచివాలయాల యూపీఎస్‌లు పూర్తిగా పనిచేయకుండా పోయాయి. సచివాలయాలకు అందించే ఇంటర్నెట్ సదుపాయం కేవలం ఒక కంప్యూటర్‌కు మాత్రమే అందించేందుకు కూటమి సర్కారు చర్యలు తీసుకుంది. ప్రింటర్లు, ప్రింటర్లలో ఉపయోగించే టోనర్లు సైతం సరిగా పనిచేయడం లేదు. దీంతో సచివాలయంలో పని చేయాలంటే సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అరకొర వసతులతోనే నెట్టుకొస్తున్న సచివాలయ సిబ్బందికి గోరుచుట్టుపై రోకలిపోటు అన్న చందంగా ఇటీవల ప్రవేశపెట్టిన 'స్వర్ణ పంచాయితీ' కార్యక్రమం తయారైంది. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పనిచేయని కంప్యూటర్లతో రెండు రోజుల్లో ఆయా సచివాలయాల పరిధిలోని ఇంటి పన్నులు ఆన్‌లైన్ చేయాలని ఆదేశించడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఈ–సర్వీస్ అకౌంట్ ఎత్తివేత

గతంలో ప్రవేశపెట్టిన ఈ- సర్వీస్ అకౌంట్స్ సైతం సచివాలయ కార్యదర్శులకు అందుబాటులో లేకుండా కూటమి సర్కారు చర్యలు తీసుకుంది. ఈ అకౌంట్ ద్వారా సచివాలయంలో కనీస సదుపాయాల కల్పనకు రూ. 1000 నుంచి 2 వేలు, 5 వేల వరకు కార్యదర్శులు ఖర్చు పెట్టుకునే సదుపాయం ఉండేది. ఈ నిధుల ద్వారా కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్‌లు వంటి వాటి మరమ్మతులను చేయించుకునే వెసులుబాటు కార్యదర్శులకు కలిగేది. ప్రస్తుతం ఈ సర్వీసు అకౌంట్ తొలగించడంతో కనీస నిధులు సైతం సచివాలయానికి అందడం లేదు.

వైఎస్సార్‌సీపీ హయాంలో కేటాయించిన సామగ్రి

గతంలో సచివాలయాలకు అందించిన సామగ్రిని పరిశీలిస్తే 2,330 కంప్యూటర్లు, 1,165 యూపీఎస్‌లు, 2,814 యూపీఎస్ బ్యాటరీలు, 1,165 యూపీఎస్ స్టాండ్స్, 1,165 ప్రింటర్లు, 1,165 లామినేషన్ మిషన్లు, 19,144 బయోమెట్రిక్ డివైజ్‌లు, 18,795 మొబైల్ ఫోన్లు, 18,202 సిమ్ కార్డులు, 1,165 ఐరిస్ స్కానర్లతో పాటు కుర్చీలు, టేబుల్స్ వంటివి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయాలకు అందించింది. ప్రస్తుతం వీటిలో సగానికి పైగా మూలకు చేరాయి.

ఉమ్మడి జిల్లాలో 1,165 సచివాలయాలు

ప్రజలకు సేవలందించేందుకు వైఎస్సార్‌సీపీ సర్కారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,165 సచివాలయాలు ఏర్పాటు చేసింది. ఈ సచివాలయాల ద్వారా 142 సేవలను అందించేందుకు చర్యలు తీసుకున్నారు. 938 గ్రామ సచివాలయాలు, 227 వార్డు సచివాలయాల్లో 8,468 మంది సచివాలయ సిబ్బందితో పాటుగా పంచాయతీ కార్యదర్శులను సైతం కేటాయిస్తూ చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,165 గ్రామ, వార్డు సచివాలయాల్లో 9,099 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, సిబ్బంది కార్యదర్శికి అందుబాటులో ఉండేవారు. వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్‌కు ప్రత్యేకించి కంప్యూటర్లను సైతం కేటాయించారు. ప్రతి సచివాలయానికి రెండు కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. ఆయా కంప్యూటర్లకు ఇంటర్నెట్ సదుపాయం సైతం కల్పించారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రజల డేటాను నమోదు చేయించి ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకునేవారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కలెక్టర్ వెట్రిసెల్వి



జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు(మెట్రో): రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ఉపయోగించేలా మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత నెలలో హెల్మెట్ వినియోగంపై నిర్వహించిన తనిఖీల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గుడ్ సమారిటన్ చట్టం ప్రకారం ప్రమాద బాధితులను సకాలంలో కాపాడిన వ్యక్తిని సత్కరిస్తామన్నారు. ఎస్పీ కె .ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు బహుముఖ వ్యూహం అనుసరించాలన్నారు. సైలెన్సర్లు తీసి శబ్ద కాలుష్యానికి గురి చేసే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు సైలెన్సర్‌లు తొలగించే మెకానిక్ షాపులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఉప రవాణా కమిషనర్ కరీం తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన చేయాలి



నూతన కమిటీలు ప్రకటిస్తున్న బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): జనగణనలో సమగ్ర కులగణన జరపాలని బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిటికట్ల త్యాగ రాజాచారి కోరారు. స్థానిక అమీనాపేట ఏటిగట్టులోని జిల్లా యాదవ సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బీసీ చైతన్య వేదిక ముఖ్యనాయకుల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2025లో జరిగే సెన్సెస్‌లో జిల్లాల వారీగా సమగ్ర కులగణన జరగాలని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలు స్వతంత్ర్యంగా అన్ని రంగాల్లో ఎదగాలని, ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా బోదూరి హరి ప్రసాదాచారి, ప్రధాన కార్యదర్శిగా ఇళ్ల వరప్రసాద్, నగర అధ్యక్షుడిగా నక్కా వరప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిదరబోయిన శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శిగా కిలారపు శ్రీనివాసరావు, యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లిపూడి రాజు యాదవ్, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడిగా బలే గౌరీ శంకర్‌లను నియమించారు.

దళారుల మాటలు నమ్మొద్దు



ద్వారకాతిరుమల మండలం నారాయణపురంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జేసీ ధాత్రి రెడ్డి

ద్వారకాతిరుమల: దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని మోసపోవద్దని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి రైతులకు సూచించారు. నారాయణపురంలో రైతు సేవ కేంద్రాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా రైతులను మభ్యపెట్టి అక్రమంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు తమ దృష్టికి వస్తే మధ్యవర్తులపై కఠిన చర్యలు చేపడతామన్నారు. అనంతరం ధాన్యం సేకరణ తీరుతెన్నులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీ సుబ్బారావు, మండల వ్యవసాయ శాఖాధికారి ఎ.దుర్గారమేష్ తదితరులు పాల్గొన్నారు.

20 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ఏలూరు(మెట్రో): ఈ నెల 5న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు జిల్లాలో 5న అన్ని ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లు/అథారిటీలు తమ ఉద్యోగులకు షిఫ్ట్ సర్దుబాట్లు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుక్కునూరు మండలంలో జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ బిల్డింగ్, వేలేరుపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జీలుగుమిల్లిలో జిల్లా పరిషత్ హైస్కూల్, బుట్టాయగూడెంలో జెడ్పీ హైస్కూల్, పోలవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొయ్యలగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జంగారెడ్డిగూడెంలో జెడ్పీ బాలికల హైస్కూల్, టి.నరసాపురంలో ఎంపీపీ స్కూల్, కామవరపుకోటలో జెడ్పీ హైస్కూల్, ద్వారకాతిరుమలలో ఎంపీ అప్పర్ ప్రైమరీ స్కూల్, చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్, లింగపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్, ఉంగుటూరులో జిల్లా పరిషత్ హైస్కూల్, భీమడోలులో ఎంపీపీ స్కూల్, పెదవేగిలో జిల్లా పరిషత్ హైస్కూల్, పెదపాడులో జిల్లా పరిషత్ హైస్కూల్, ఏలూరు అర్బన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలూరు రూరల్‌లో శ్రీమాగంటి ఆంజనేయ సత్యవతి జిల్లా పరిషత్ హైస్కూల్ (చాటపర్రు), దెందులూరులో గారపాటి హైమావతి జిల్లా పరిషత్ హైస్కూల్, నిడమర్రులో ఎస్‌జీజీకే జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సుబ్బారాయుడి కల్యాణోత్సవాలకు సిద్ధం



ద్వారకాతిరుమల క్షేత్రంలో మిరుమిట్లు గొలుపుతున్న సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయం

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కల్యాణోత్సవాలకు ముస్తాబైంది. ఆలయం, పరిసరాలు విద్యుత్ అలంకారాలతో మిరమిట్లు గొలుపుతున్నాయి. ఇప్పటికే అన్ని పనులు పూర్తి కాగా, ఆలయ ముఖ ద్వారాలను ముస్తాబు చేసే పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ నెల 4 నుంచి 10 వరకు జరిగే కల్యాణోత్సవాల్లో భాగంగా, తొలిరోజు ఉదయం 9.30 గంటలకు అర్చకులు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలు చేస్తారు. 5న పుణ్యహవాచనం, అంకురార్పణ, రాత్రి ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ఠాపన, 6న స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నిత్యాపాసన నిర్వహిస్తారు. 7న రాత్రి 7 గంటల నుంచి ఆలయం వద్ద శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. 8న స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నిత్యాపాసన, సాయంత్రం నెమలి వాహనంపై గ్రామోత్సం, 9న స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, నిత్యాపాసన, బలిహరణ, పూర్ణాహుతి, అవబృధస్నానం, వసంతోత్సవం, ధ్వజావరోహణ వేడుకలను నిర్వహిస్తారు. 10న సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ద్వాదశి ప్రదక్షిణలు, శ్రీ పుష్పయాగోత్సవ వేడుకలతో ఉత్సవాలు పరిసమాప్తం అవుతాయి.

వంద రోజుల కార్యాచరణ అసంబద్ధం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఈ ఏడాది నిర్వహించే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పూర్తిగా అసంబద్ధంగా, అశాస్త్రీయంగా ఉందని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి రామారావు, బీ.రెడ్డి దొర ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని సవరించాల్సిన అవసరం ఉందని, ఇప్పటికే ప్రతి పాఠశాలలో ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారని, పదో తరగతి సిలబస్ డిసెంబర్ ఆఖరుకు పూర్తి అవుతుందని.. సంక్రాంతి సెలవులు తరువాత ఈ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. ఉదయం ప్రైవేటు క్లాసు తీసుకున్న ఉపాధ్యాయులే తిరిగి సాయంత్రం పరీక్ష నిర్వహించడం సరైన విధానం కాదని, పాఠశాల నిర్వహణను బట్టి అక్కడ ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలే గాని ఈ విధంగా రాష్ట్రం మొత్తం ఒకే రకమైన యాక్షన్ ప్లాన్ ఇవ్వడం సరైన విధానం కాదన్నారు. దీనిపై పునరాలోచించాలని కోరారు.

ఆళ్ల నాని చేరికను అడ్డుకున్న టీడీపీ శ్రేణులు

సీఎంఓ నుంచి లోకేష్ వరకు ఫిర్యాదులు చేసిన ఎమ్మెల్యే చంటి వర్గం



ఆళ్ల నాని, మాజీ మంత్రి

సాక్షి ప్రతినిధి, ఏలూరు: మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరికపై ఏలూరు టీడీపీ శ్రేణులు అధిష్టానానికి తీవ్ర నిరసన తెలపడంతో చేరిక వాయిదా పడింది. 9న తుది నిర్ణయం తీసుకుని అందరికి ఆమోదం ఉంటేనే చేర్చుకుంటామని టీడీపీ అధిష్టానం స్పష్టం చేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఆళ్ల నాని పోటీ చేసి ఓడిపోయారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అప్పటి నుంచి ఏలూరు రాజకీయాలకు దూరంగా ఉండటంతో పాటు స్థానికంగా కూడా అందుబాటులో లేకుండా విశాఖపట్నానికే పూర్తిగా పరిమితమయ్యారు. తాజాగా ఆళ్ళ నాని మనసు మార్చుకుని తెలుగుదేశంలో చేరడానికి సిద్ధమయ్యారు. విజయనగరానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే అనుసంధాన కర్తగా వ్యవహరించినట్లు సమాచారం. దానికనుగుణంగా మంగళవారం టీడీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాతో పాటు నగరంలోని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలకు మంగళవారం సీఎంఓ నుంచి పిలుపువచ్చింది. సోమవారం సాయంత్రం ఏలూరు ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్, మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు సీఎంఓకు రావాల్సిందిగా సూచించారు. ఆళ్ల నాని జిల్లా ఎమ్మెల్యేల సమక్షంలో చేరేలా అంతా సిద్ధం చేశారు. కట్‌చేస్తే... కేబినేట్ సమావేశం ఆలస్యం కావడం, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వర్గం తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు మంగళవారం ఉదయం నుంచి ఆళ్ల నానిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది. సీఎంఓకు, మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు ఫిర్యాదులు చేసింది. స్థానిక ఎమ్మెల్యే నుంచి అభ్యంతరం రావడంతో సీఎంఓకు వెళ్ళిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, మంత్రి కొలుసు పార్థసారథి ఎవరినీ కలువకుండానే వెనుదిరిగారు. టీడీపీ శ్రేణుల ఇళ్ల ధ్వంసం చేశారని, 20 మందికిపైగా నాయకులపై కేసులు పెట్టి వేధించారని, వ్యాపారాలకు కూడా ఇబ్బందులు పెట్టారంటూ నానిపై చంటి వర్గం ఫిర్యాదుల చేసింది. దీంతో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక 9న అందరితో మాట్లాడి చేర్చుకుంటామని మాజీ మంత్రి ఆళ్ల నానికి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది. మరో వైపు పరిణామాలు చక్కదిద్ది అందరితో మాట్లాడాల్సిన బాధ్యతను మంత్రి అచ్చెన్నాయుడుకు అప్పగించారు.

బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ

మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : బాబు ష్యూరిటీ -భవిష్యత్ గ్యారంటీ అంటూ ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత వీర బాదుడు గ్యారంటీ అన్నట్లు వ్యవహరిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. తాడేపల్లిగూడెంలోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన తరువాత ఐదేళ్ల వరకు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన చంద్రబాబు.. దానిని తుంగలో తొక్కి మొదటి దశలో యూనిట్‌కు రూ.1.27 చొప్పున అదనంగా చార్జీలు పెంచారన్నారు. 2025 జనవరి నుంచి సెకండ్ ఫేజ్‌లో యూనిట్‌కు రూ.2.17 చొప్పున పెంచనున్నారని తెలిపారు. దీనివల్ల ప్రజలపై రూ.87,500 కోట్ల భారం పడనుందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేశారని, కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసిందన్నారు. చంద్రబాబు హయాంలో సోలార్ పవర్‌ను యూనిట్‌కు రూ.5.90కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నారని, జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రూ.2.49కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. దీనివల్ల యూనిట్‌కు రూ.3.41 ఆదా అయిందన్నారు. పచ్చ పత్రికలు బాబు చేసుకున్న ఒప్పందమే గొప్పదంటూ నిస్సిగ్గుగా ప్రచారం చేశాయని ఎద్దేవా చేశారు.

రూ.67 వేల కోట్లు ఏం చేశారు?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.67 వేల కోట్లు అప్పు చేసిందని కొట్టు అన్నారు. వీటిని ఏ పథకాలకు ఖర్చు చేశారో తెలపాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక చంద్రబాబు, పవన్ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇసుక ధర పెరగడంతో భవన నిర్మాణ రంగం నిలిచిపోయిందన్నారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు నిలిపివేయడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతులకు పంట బీమా చెల్లించకుండా మోసగించిందన్నారు. ధాన్యం కొనుగోలులో దళారుల వ్యవస్థను ప్రోత్సహించడంతో రైతులకు కనీస మద్దతు ధర దక్కని దుస్థితి ఏర్పడిందని చెప్పారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇంతవరకు ఇవ్వలేదని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 47.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు ఎత్తుకు కుదిస్తూ కేంద్రం నిర్ణయానికి టీడీపీ ఆమోదం తెలపడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని చెప్పారు. 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని గతంలో విమర్శలు చేసిన పవన్‌కళ్యాణ్.. అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతమంది మహిళలను రక్షించారో చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, కొలుకులూరి ధర్మరాజు, చెన్నా జనార్దన రావు, కర్రి భాస్కరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఏలూరు టౌన్: విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందాడు. ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపిన వివరాలివి. చాటపర్రు పంచాయతీ తిమ్మారావుగూడెం ప్రాంతంలో చేపల చెరువులను కొలం ప్రసాద్ నిర్వహిస్తున్నాడు. అతని వద్ద జయమంగళ మంగరాజు (29) అనే వ్యక్తి భార్య, పిల్లలతో కలిసి పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో చేపల చెరువుల్లో ఉన్న మోటార్ ఫ్యాన్లు ఆగిపోవడంతో మంగరాజు చెరువులో దిగి వాటిని పునరుద్ధరిస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు అతడ్ని చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

స్థల పరిశీలన

ద్వారకాతిరుమల: మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపికైన ద్వారకాతిరుమలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 750 కేడబ్ల్యూపీ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంగళవారం జేసీ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఏపీఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ సాల్మన్ రాజు అధ్యక్షతన పీఎం సూర్యఘర్ యోజన పథకంపై గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈఈ ఆపరేషన్ కేఎం అంబేద్కర్, టి.శశిధర్, కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు చేపనారు ఉత్పత్తి


గోదావరిలో చేప పిల్లలు వదులుతున్న దృశ్యం


బాదంపూడి మత్స్యకేంద్రం

- ఈ ఏడాది 4 కోట్ల చేప పిల్లల లక్ష్యం
- ప్రభుత్వం ఫామ్‌లకు సరఫరా

ఉంగుటూరు: చేపనారు ఉత్పత్తిలో రాష్ట్రంలోనే పేరొందిన బాదంపూడి ప్రభుత్వ మత్స్య కేంద్రంలో ఈ ఏడాది లక్ష్యం మేరకే చేపనారు ఉత్పత్తి చేశారు. అయితే ఈ కేంద్రాన్ని సిబ్బంది కొరత వెంటాడుతుంది. ఈ సమస్యను పరిష్కరిస్తే మేలైన చేప నారును ఉత్పత్తి చేసే అవకాశముంటుంది. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబరు వరకు బాదంపూడి ప్రభుత్వ మత్స్య కేంద్రం నుంచి కొవ్వలి ప్రభుత్వ ఫామ్‌కు 1.60 కోట్లు, నర్సాపురం చేపల ఫామ్‌కు 20 లక్షలు, కృష్ణా జిల్లా పెనమలూరు ప్రభుత్వ ఫామ్‌కు 10 లక్షలు, మోటూరు ఫామ్‌కు 35 లక్షలు, దర్శి ఫామ్‌కు 30 లక్షలు, ఏలూరు ఫామ్‌కు 5 లక్షలు సరఫరా చేశారు. 1.39 కోట్ల చేపనారుని బాదంపూడి కేంద్రంలో నిల్వచేశారు. ఇందులో 20 లక్షల చేపపిల్లలు అందుబాటులోకి వచ్చాయి.

ప్రైవేటు రైతులు, ఫిషర్‌మెన్ సొసైటీలకు సరఫరా

1978లో ఈ మత్స్య కేంద్రాన్ని స్థాపించారు. ఇక్కడ తయారైన చేపనారుని ప్రభుత్వ కేంద్రాలకు సరఫరా చేయడంతో పాటు ప్రైవేటు రైతులకు, ఫిషర్‌మెన్ సొసైటీలకు సరఫరా చేస్తుంటారు. ఇక్కడ తయారైన చేప నారు ఇతర జిల్లాలకు కూడా సరఫరా చేస్తారు. కట్ల, రాహు, మిగ్రాల వంటి రకాలను ఇక్కడ ఉత్పత్తి చేస్తారు.

కేంద్రంలో సిబ్బంది కొరత

బాదంపూడి మత్స్య కేంద్రంలో సిబ్బంది కొరత వెంటాడుతోంది. ఫిషరీస్ ఇన్‌స్పెక్టరు పోస్టు ఖాళీగా ఉంది. ఫీల్డ్‌మెన్‌లు పోస్టు ఒకటి ఖాళీగా ఉంది. ఫిషర్‌మెన్‌లు పోస్టులు 3 ఖాళీగా ఉన్నాయి. దాంతో సిబ్బంది కొరత కేంద్రాన్ని వెంటాడుతోంది.

14.06 ఎకరాల్లో మత్స్యకేంద్రం

1978లో ఏర్పడిన ఈ చేపల కేంద్రం జాతీయ రహదారికి అనుకుని 14 ఎకరాల్లో విస్తరించి ఉంది. మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు చేప నారు ఎంత ఉత్పత్తి చేయాలనేది ఏటా నిర్దేశిస్తారు. దానికి అనుగుణంగా ఉత్పత్తి చేస్తుంటారు. ఏటా జూన్ మూడో వారం నుంచి వాతావరణం అనుకూలిస్తుంది. అప్పటి నుంచి సెప్టెంబరు వరకు ఉత్పత్తి చేస్తుంటారు. కేంద్రంలోని చైనీస్ టైపు హేచరీలో తల్లి చేపలను విడుదల చేస్తారు. ఆడ మగ చేపలకు హార్మోన్ ఇంజెక్షన్లు ఇస్తారు. కేంద్రంలో చేపనారు పెంచితే 20 రోజులకు 25 ఎంఎం చిరుచేప తయారవుతుంది. ఈ చిరు చేపపిల్లను కేంద్రంలో ఇతర సహజ సిద్ధ స్టాకు నిల్వ చేసే కుండీల్లో వేసి ఉంచుతారు.

ప్రభుత్వం దృష్టికి సిబ్బంది కొరత



మంచినీటి చెరువుల్లో మేలైన తల్లి చేపలు పెంచుకునేలా చేపపిల్లలను కేంద్రంలో తయారుచేసి అందిస్తాం. కేంద్రం ఖాళీగా ఉన్న పోస్టుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. తగినంత సిబ్బంది ఉంటే మేలైన చేపనారును ఉత్పత్తి చేయొచ్చు.

నర్సయ్య, మత్స్య కేంద్రం ఏడీప

ఘర్షణలో వేలు కొరికేశాడు!


చేతి వేలు కోల్పోయిన తాడేపల్లి శ్రీను

కొయ్యలగూడెం: ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి వేలు కోల్పోయాడు. సరిపల్లి గ్రామానికి చెందిన తాడేపల్లి శ్రీను, పారేపల్లి లక్ష్మీనారాయణలకు మధ్య భూతగాదాలకు సంబంధించి ఈనెల 2వ తేదీ రాత్రి ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో లక్ష్మీనారాయణ తన వేలుని కొరకడంతో కుడిచేయి బొటనవేలు తెగిపోయిందని బాధితుడైన తాడేపల్లి శ్రీను ఆరోపించారు. తెగిపోయిన వేలు రాత్రి వేళ ఎంతకీ కనపడకపోవడంతో మంగళవారం వెతకగా లభ్యమైందని, దానిని భద్రపరిచినట్లు మాజీ ఎంపీటీసీ మట్టా సత్యనారాయణ తెలిపారు. దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

ట్రాఫిక్ జరిమానాలు రూ.1.49 కోట్లు వసూలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మోటారు వాహనాల తనిఖీ అధికారులు నవంబర్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రూ.1.49 కోట్ల అపరాధ రుసుము విధించినట్లు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. తనిఖీల్లో మొత్తం 3,319 వాహనాలపై కేసులు నమోదు చేయగా, వాటిలో ప్రత్యేకించి హెల్మెట్లు ధరించనివి 943, లైసెన్స్ లేనివి 529 ఉన్నాయన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనచోదకుడు తప్పనిసరిగా రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. సకాలంలో పన్నులు చెల్లించని రవాణా వాహనాలను సీజ్ చేస్తామని, దానితో పాటు 200 శాతం అదనపు పన్నును అపరాధ రుసుముగా విధిస్తామని స్పష్టం చేశారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు, డి.నెం.36-1-25, విజయ గ్యాస్ గోడౌన్ దగ్గర, కెనాల్ రోడ్డు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001 (ఫోన్: 08812-230896)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత ఋణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీత: మెస్సర్స్ కమల ఆక్వా ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: శ్రీమతి వత్సవాయి లక్ష్మి సురేఖ & శ్రీ వత్సవాయి సూర్య తేజ వర్మ లకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా తేది.24.08.2023న కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు. [illegible] తేది.16.07.2024న భౌతిక స్వాధీనత [illegible] SARFAESI చట్టం పరిధిలో [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది. [illegible]

ఋణగ్రహీత/హామీదారు వివరములు: ఋణగ్రహీత: మెస్సర్స్ కమల ఆక్వా ట్రేడర్స్, రిజిష్టర్డ్ ఆఫీస్: డి.నెం.27-4-4-ఈ-5, [illegible] భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534202. బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.24ఎ-19-5/2, [illegible] ఏలూరు - 534002 మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: 1. శ్రీమతి వత్సవాయి లక్ష్మీ సురేఖ, [illegible] 2. శ్రీ వత్సవాయి సూర్య తేజ వర్మ, [illegible] డోర్ నెం.27-3-85, [illegible] భీమవరం, ఆంధ్రప్రదేశ్ - 534202. (ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం.75410400000285)

డిమాండ్ నోటీసు తేది:	స్వాధీనత నోటీసు తేది:	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది:	రూల్ 8(6) నోటీసు
24.08.2023	16.07.2024	21-07-2024	తేది:28-11-2024

చెల్లించవలసిన మొత్తం: తేది.28-11-2024 నాటికి రూ.4,81,88,162.80 పై [illegible] + తేది.24-11-2024 నుండి వర్తింపచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తుల వివరములు:
పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం, [illegible] గ్రామం, ఆర్.ఎస్.నెం.లు 132/8, 132/9, 134/1ఎ, 136/2బి-1, 3బి, 134/2బి లోని [illegible] ఏ.5-18.5 సెంట్లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి [illegible] తేది.06.04.2021, డాక్యుమెంట్ నెం.678/2021 [illegible]
ఐటమ్ నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం, [illegible] గ్రామం, ఆర్.ఎస్.నెం.132/8 లోని ఎ.1.52 సెంట్లు (7356.8 చ.గజాలు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: ఆర్.ఎస్.నెం.134/1ఎ లోని భూమి, దక్షిణం: ఐటమ్ నెం.2లోని భూమి, పడమర: [illegible], ఉత్తరం: [illegible].
ఐటమ్ నెం.2: [illegible] ఆర్.ఎస్.నెం.132/9 లోని ఎ.0.73 సెంట్లు (3533.2 చ.గజాలు) [illegible] హద్దులు: తూర్పు: ఆర్.ఎస్.నెం.134/1ఎ లోని భూమి, దక్షిణం: ఆర్.ఎస్.నెం.132/10 లోని భూమి, పడమర: [illegible], ఉత్తరం: ఐటమ్ నెం.1 లోని భూమి.
ఐటమ్ నెం.3: [illegible] ఆర్.ఎస్.నెం.134/1ఎ లోని ఎ.1.74 సెంట్లు (8421.6 చ.గజాలు) [illegible]
ఐటమ్ నెం.4: [illegible] ఆర్.ఎస్.నెం.136/2బి-1, 3బి లోని ఎ.0.66 సెంట్లు (3194.4 చ.గజాలు) [illegible] ఉత్తరం: ఆర్.ఎస్.నెం.136/1 లోని భూమి.
ఐటమ్ నెం.5: [illegible] ఆర్.ఎస్.నెం.134/2బి లోని ఎ.0.53.5 సెంట్లు (2589.4 చ.గజాలు) [illegible] ఆర్.ఎస్.నెం.134/1ఎ & 134/2 లోని భూమి, ఉత్తరం: [illegible].

తేది: 03-12-2024 ప్రదేశం: ఏలూరు
సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు, డి.నెం.36-1-25, విజయ గ్యాస్ గోడౌన్ దగ్గర, కెనాల్ రోడ్డు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001 (ఫోన్: 08812-230896)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు [illegible] ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ కృష్ణ సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ [illegible] & శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి లకు [illegible] తేది.24.08.2023న కెనాల్ రోడ్డు బ్రాంచ్ ఏలూరు [illegible] తేది.16.07.2024న భౌతిక స్వాధీనత [illegible] SARFAESI [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది. [illegible]

ఋణగ్రహీత/హామీదారు వివరములు: ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ కృష్ణ సీ ఫుడ్స్, రిజిష్టర్డ్ ఆఫీస్: డి.నెం.27-4-3-బి2, [illegible] భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534202. బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.24ఏ-19-5, [illegible] ఏలూరు - 534002 మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్: 1. శ్రీ వత్సవాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ [illegible] 2. శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి, [illegible] విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520010 (ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం.76410400000298)

డిమాండ్ నోటీసు తేది:	స్వాధీనత నోటీసు తేది:	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది:	రూల్ 8(6) నోటీసు
24.08.2023	16.07.2024	21-07-2024	తేది:28-11-2024

చెల్లించవలసిన మొత్తం: తేది.28-11-2024 నాటికి రూ.4,41,35,092.90 పై [illegible] + తేది.21-11-2024 నుండి వర్తింపచేయని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తుల వివరములు:
ఆస్తి-1: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.476 లోని 280.5 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] తేది.21.05.1997, డాక్యుమెంట్ నెం.2005/1997 ప్రకారం [illegible] కుంచే శ్రీ లక్ష్మి గారి పేరున గల [illegible]
ఆస్తి-2: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.476 లోని 285 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] తేది.24.05.1997, డాక్యుమెంట్ నెం.2006/1997 ప్రకారం [illegible] కుంచే శ్రీ లక్ష్మి గారి పేరున గల [illegible] ఉత్తరం: దారి.

తేది: 03-12-2024 ప్రదేశం: ఏలూరు
సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

వరకట్న వేధింపుల కేసులో ముద్దాయికి ఏడాది జైలు

ఏలూరు (టూటౌన్): వరకట్న వేధింపులకు పాల్పడిన ముద్దాయికి ఏడాది జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ ఏలూరు స్పెషల్ జ్యుడీషియల్ న్యాయస్థానం, మొబైల్ కమ్ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కేఎండీ అబుతాలిబ్ ఫర్వీజ్ మంగళవారం తీర్పును వెలువరించారు. ఏపీపీ పి.హేమలత, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భర్త రెడ్డి సాయి సత్య రాఘవేంద్రరావు, అతని తల్లిదండ్రులు తనను వరకట్నం కోసం వేధిస్తున్నారని రెడ్డి చంద్రప్రియ మార్చి 11, 2022లో ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఏఎస్సై కె.గోవిందరాజు కేసు నమోదు చేయగా అప్పటి ఎస్సై కె.శంకర్ కేసు దర్యాప్తు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి, కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కోర్టులో విచారణ అనంతరం రెడ్డి సాయి సత్య రాఘవేంద్రరావుపై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్షతో పాటు, రూ.5వేలు జరిమానా విధిస్తూ జడ్జి తుది తీర్పును వెలువరించారు. త్వరితగతిన కేసును పరిష్కరించడంలో కృషి చేసిన ఏలూరు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ అభినందించారు.

నూజివీడులో దొంగల హల్‌చల్

నూజివీడు: పట్టణంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. గత వారం రోజుల్లో మూడు దొంగతనాలు, ఒక చైన్‌స్నాచింగ్ జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నూజివీడులోని ఎంప్లాయిస్ కాలనీలో సోమవారం అర్ధరాత్రి కూడా ఓ చోరీ జరిగింది. ఎల్ఐసీ ఆఫీసు రోడ్డులో ఉంటున్న కొల్లు బంగారమ్మ పది రోజుల క్రితం ఇంటికి తాళం పెట్టి అమెరికాలోని కొడుకుల వద్దకు వెళ్లింది. మంగళవారం ఉదయం 8 గంటలకు పనిమనిషి వచ్చి చూడగా తలుపులు తీసి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించగా వారు పరిశీలించారు. బీరువా తెరిచి అందులో ఉన్న సామాన్లు, దుస్తులు చిందరవందరగా పడి ఉండడాన్ని గుర్తించారు. ఇంటి యజమానురాలికి ఫోన్ చేయగా విలువైన వస్తువులు ఏమీ లేవని తెలపడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఏలూరు నుంచి క్లూస్ టీం వచ్చి వేలిముద్రలను సేకరించారు. కాగా ఇంటిలోకి దొంగ ప్రవేశించిన దృశ్యాలు సీసీ కెమేరాలో నిక్షిప్తమయ్యాయి.

గుంజీళ్లతో విద్యార్థినికి అస్వస్థత


చికిత్స పొందుతున్న విద్యార్థిని హేమలత

బుట్టాయగూడెం: యోగా క్లాస్‌లో ఒక విద్యార్థిని గుంజీళ్లు తీసి అస్వస్థతకు గురైంది. పాఠశాలలోని ఉపాధ్యాయులు ఆమెను స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో చేర్పించారు. బుట్టాయగూడెం మండలంలోని ఇప్పలపాడు సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్‌లో కుర్లా హేమలత 8వ తరగతి చదువుతోంది. మంగళవారం యోగా టీచర్ యోగా క్లాస్‌లో విద్యార్థులతో గుంజీళ్లు తీయించారు. ఆ సమయంలో విద్యార్థిని హేమలతకు కాళ్లు పట్టేసి నడవలేని స్థితి ఏర్పడింది. దీంతో ఉపాధ్యాయులు ఆమెను స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. విద్యార్థినికి మలేరియా జ్వరం ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. విద్యార్థిని తల్లిదండ్రులు కుర్లా రాజారావు, నాగలక్ష్మి ఆస్పత్రికి చేరుకుని బిడ్డ పరిస్థితి చూసి తల్లడిల్లిపోయారు. నెలరోజుల క్రితం తమ బిడ్డ తీవ్రమైన జ్వరంతో బాధపడిందని, ఆ సమయంలో ఇంటికి తీసుకువెళ్లి.. ఆరోగ్యం కుదుటపడ్డాక స్కూల్‌కు పంపించినట్లు తెలిపారు. గుంజీళ్లు తీయించడం వల్ల తమ బిడ్డ అస్వస్థతకు గురైందని తల్లిదండ్రులు మండిపడ్డారు. కాగా ఏకలవ్య పాఠశాల పనితీరుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థినులతోనే మరుగుదొడ్లు కడిగిస్తున్నారని, భోజనాల మెనూను కూడా సక్రమంగా అమలు చేయడంలేదని, మధ్యాహ్నం పెట్టిన కూరలనే రాత్రికూడా పెడుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

విలేకరిపై దాడి

కొయ్యలగూడెం: ఓ విలేకరిపై సోమవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధిత విలేకరి మన్నే దుర్గబాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇటీవల కూటమి ప్రభుత్వానికి చెందిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఒక ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలపై తమ ఛానల్లో ప్రసారం చేశామని తెలిపాడు. దీంతో సదరు ఎమ్మెల్యే కక్షగట్టి దాడి చేయించారని ఆరోపించాడు. ఈనెల 2వ తేదీ రాత్రి గోపాలపురం నుంచి కొయ్యలగూడెంకి బైక్‌పై వస్తుండగా పొగాకు వేలం కేంద్రం ఎదుట ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు తన మొహంపై కారం జల్లి దాడికి పాల్పడ్డారన్నారు. తాను కేకలు వేయడంతో ఆగంతకులు గోపాలపురం వైపు పారిపోయారని పేర్కొన్నాడు.మీడియా మిత్రుల సహాయంతో కొయ్యలగూడెం ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు మంగళవారం కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్‌లో విచారణ చేపట్టారు.


కఠినంగా శిక్షించాలి

ఏలూరు (టూటౌన్): విలేకరిపై దాడికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జీ-తెలుగు న్యూస్ చానల్ విలేకరి గతంలో జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై 'పవన్ మాటపై పట్టింపు లేని ఎమ్మెల్యే వసూళ్లకు దిగాడు' అనే వార్తను రాసినందుకు గాను అతడిపై దాడి జరిగినట్లు తెలిసిందన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛ గొంతునొక్కే చర్యగానే చూడాలని తెలిపారు.

5న ఉన్నత పాఠశాలలకు సెలవు ప్రకటించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఈనెల 5వ తేదీన ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఆరోజు ఉన్నత పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బీఏ సాల్మన్ రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీ. రామారావు, బీ.రెడ్డి దొర ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల్లో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళతారని, దీనివల్ల పాఠశాల నిర్వహణ సాధ్యం కాదన్నారు. పోలింగ్ రోజున ప్రత్యేక సెలవును మంజూరు చేయడం కాకుండా ఉన్నత పాఠశాలలకు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అంతర్రాష్ట్ర నేరస్తుడి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మొయిన్

అద్దంకి: అంతర్రాష్ట్ర నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో చీరాల డీఎస్పీ మొయిన్ వివరాలు వెల్లడించారు. కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన సాయి సూర్యతేజ రాత్రి సమయాల్లో షట్టర్లు పగులగొట్టి నగదు, ఇంజన్ ఆయిల్‌తో పాటు కార్లను దొంగిలిస్తుంటాడు. అతడిపై ఇప్పటికే విశాఖపట్నం, గుంటూరు, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, నెల్లూరు, తిరుపతి, కుప్పం, రాజమండ్రి, చిత్తూరు, విజయవాడ ప్రాంతాల్లో 20 కేసులు నమోదు అయ్యాయి. ఇటీవల చిత్తూరు జైలు నుంచి విడుదలై అద్దంకితో పాటు పలు చోట్ల దొంగతనాలు చేశాడు. ఈ క్రమంలో సాయి సూర్యతేజ గుంటూరు పట్టణంలోని స్వప్నభారత్ నగర్‌కు చెందిన బెల్లంకొండ విజయ్‌కృష్ణతో కలసి గత నెల 25వ తేదీన అద్దంకిలోని శ్రీరామ్ ఏజెన్సీలో షట్టర్ పగులగొట్టి గల్లా పెట్టెలో ఉన్న రూ.15.30 లక్షలు చోరీ చేశారు. దుకాణ యజమాని గోపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టిన పోలీసులు మంగళవారం అద్దంకి సమీపంలోని కొంగపాడు డొంక వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రూ.18.48 లక్షల చోరీ సొత్తును రికవరీ చేశారు. ఎనిమిది కేసుల్లో సొత్తు రికవరీ కాగా, మరో ఐదు కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు డీఎస్పీ వివరించారు.

ప్రియుడి ఇంటిముందు ఆందోళన


ప్రియుడి ఇంటి ముందు ఆందోళన చేస్తున్న యువతి

ఏలూరు టౌన్: ప్రేమించానని చెప్పి నమ్మించి మోసం చేసిన ప్రియుడి ఇంటి ముందు బాధితురాలు ఆందోళనకు దిగింది. వివరాల ప్రకారం ఏలూరు నగరంలోని నవాబుపేట ప్రాంతానికి చెందిన యువతి, అదే ప్రాంతానికి చెందిన షాజహాన్ అనే యువకుడు ప్రేమించుకున్నారు. పెళ్లిచేసుకుంటానని నమ్మించి ఆమెను శారీరకంగా లోబరుచుకున్న షాజహాన్ పెళ్లి మాట ఎత్తేసరికి దిక్కున్నచోట చెప్పుకోమంటూ ఆమెను బెదిరించాడు. దీంతో బాధిత యువతి తనకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం షాజహాన్ ఇంటి ముందు బైఠాయించింది. సమాచారం అందుకున్న ఏలూరు వన్‌టౌన్ ఎస్సై మదిన బాషా ఘటనా స్థలానికి చేరుకుని యువతికి నచ్చజెప్పారు. అనంతరం బాధిత యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■ డైరెక్టుగా డిగ్రీ/B.Tech./Diploma, 10th, ఇంటర్, డి.ఫార్మసీ, బి.ఫార్మసీ కాంటాక్ట్: నేషనల్ అకాడమీ, భీమవరం. సంప్ర॥99497 36295, 90327 46988. [P-772889]



GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2579]



■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:- టెన్త్ to డిగ్రీ, Sal:- 20k-30k మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోమ్ అవకాశం కలదు. 8121818692 [G-9098]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:- టెన్త్ to డిగ్రీ, Sal:- 20k-25k ఉచిత రూము, భోజనము సదుపాయం, వర్క్ ఫ్రంహోం అవకాశముంది. సం:6360538831 [G-9084]

■ విజయవాడలో సంపన్నుల/ పెద్దవారి ఇళ్ళ వద్దే ఉండి, పేషెంట్లని / Bed Ridden వారిని చూసుకొనుటకు అనుభవం గల కేర్‌టేకర్స్, నర్సులు, ఆయాలు కావలెను. ✆ 9160835559, 9885025559 [B-374]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం.HYD. 7995365999 [HA-99148]



గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

यूनियन बैंक Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్ - తాడేపల్లిగూడెం
9-15-1/1, లక్ష్మీనారాయణ థియేటర్ దగ్గర, తణుకు రోడ్, తాడేపల్లిగూడెం-534102
ఫోన్: 08818-225625, ఇ-మెయిల్: arb.tadepalligudem@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

విషయము: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద బ్యాంక్ వారికి గల బకాయిలను తిరిగి రాబట్టుకొనేందుకు ఈ క్రింద తెలిపిన ఋణగ్రహీత / హామీదారుల వారికి చెందిన ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మా బ్రాంచ్‌ల యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన డిమాండ్ నోటీసులలో అందు లోని నిర్ణీత గడువులోగా బకాయి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరారు. నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు నోటీసు ను పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను దిగువ తెలిపిన తేదీలలో అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా బ్యాంకునకు బకాయి ఉన్న మొత్తం మీరు చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుట తప్పనిసరి అయినది. ఈ వేలం నిర్వహించబడుతున్న ఆస్తి రిజర్వు ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలతోపాటు ఇ-వేలం తేది మరియు సమయం మీకు విడిగా తెలియచేయబడును.
అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా బ్యాంకునకు అయిన వ్యయాలు మరియు ఛార్జీలు, ఖర్చులు తదుపరి వడ్డీతో పాటు బ్యాంకునకు ఉన్న బకాయి మొత్తం మీరు చెల్లిస్తే ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య చేపట్టడం జరుగదు. మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఋణగ్రహీతలు/ సహ-పూచీదారులు/ హామీదారులు మరియు సెక్యూర్డ్ ఆస్తి వివరములు

1) ఋణగ్రహీత, కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ కూచంపూడి నరేంద్ర వంశీ కృష్ణంరాజు, తండ్రి: సుబ్బరాజు, హెచ్.నెం.11-69, కూనిశెట్టి వారి వీధి, గణపవరం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198, హామీదారులు: 1) శ్రీమతి జగని విజయ భవాని, భర్త: శ్రీ రాజశేఖర్, హెచ్.నెం.8-54, సాలిపేట, ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గర, ఉంగుటూరు, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా-534411, 2) శ్రీమతి శ్రీరెడ్డి బాల త్రిపురసుందరి, భర్త: శ్రీ శ్రీనివాసరావు, హెచ్.నెం.10-169, కొత్త కాలనీ, ఉంగుటూరు, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా-5344411.

డిమాండ్ నోటీసు తేది : 22.12.2022	సెక్యూర్డ్ క్రెడిటార్: నల్లజర్ల బ్రాంచ్
స్వాధీనత తేది : 22.02.2023	ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 13.11.2024

స్థిరాస్తుల వివరములు: ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం, సమీప డోర్ నెం.3-28, ఆర్.ఎస్.నెం.1146/2ఎ, 1146/4, 1146/5, 1146/7ఎ, మొదటి ఐటమ్ లోని 242 చ॥గ॥లు స్థలం మరియు 2వ ఐటమ్ లోని 484 చ॥గ॥లు స్థలము కలిపి మొత్తం 726 చ॥గ॥లు స్థలము ఉమ్మడి శ్రీమతి జగని విజయ భవాని (హామీదారు-1) & శ్రీమతి శ్రీరెడ్డి బాల త్రిపుర సుందరి (హామీదారు-2) గార్ల పేరున గలదు. 1వ ఐటమ్ (242 చ॥గ॥లు) హద్దులు: తూర్పు: ఎక్స్‌క్యూటెంట్ మిగిలిన స్థలము, దక్షిణం: వీరపిండి లక్ష్మణరావు గారి భూమి, పడమర: ఎక్స్‌క్యూటెంట్ మిగిలిన స్థలము, ఉత్తరం: 12 అడుగుల రోడ్డు. 2వ ఐటమ్ (484 చ॥గ॥లు) హద్దులు: తూర్పు: ఎక్స్‌క్యూటెంట్ మిగిలిన స్థలము, దక్షిణం: 12 అడుగుల రోడ్డు, పడమర: ఎక్స్‌క్యూటెంట్ మిగిలిన స్థలము, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.

2) ఋణగ్రహీత, కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీమతి లంకపల్లి సుభాషిణి, భర్త: లంకపల్లి సత్యనారాయణ, 7బి-11-12, వంకనేని లేన్, తూర్పు వీధి, ఏలూరు, ప.గో.జిల్లా. హామీదారు: శ్రీ లంకపల్లి సత్యనారాయణ, తండ్రి: లంకపల్లి హనుమంతరావు, 7బి-11-12, వంకనేని లేన్, తూర్పు వీధి, ఏలూరు, ప.గో.జిల్లా.

డిమాండ్ నోటీసు తేది : 01.10.2019	సెక్యూర్డ్ క్రెడిటార్: రామచంద్రరావుపేట బ్రాంచ్
స్వాధీనత తేది : 03.12.2019	ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 13.11.2024

స్థిరాస్తుల వివరములు: ఐటమ్ నెం.1: ఆం.ప్ర., ఏలూరు జిల్లా-534002, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, సమీప డి.నెం.22-136, ప్లాటు నెం.లు 138, 139, 155, 156&157 లలోని ఎల్.పి.నెం.26/2009/ఆర్, ఆర్.యస్.నెం.132/2ఎ,132/2బి,132/3 లలోని 42.00 చ.గ.లు అవిభాజ్యపు వాటా (1086.93 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో) గల ఆస్తి. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.140&154 లలోని స్థలము-113'-9", పడమర: 40.00 వెడల్పు రోడ్డు-113'-9", ఉత్తరం: 40.00 వెడల్పు రోడ్డు-86'-0", దక్షిణం: 40.00 వెడల్పు రోడ్డు-86'-0".
ఐటమ్ నెం.2: ఆం.ప్ర., ఏలూరు జిల్లా-534002, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, సమీప డి.నెం.22-136, బ్లాకు నెం.1, కె కె రాజు గ్రీన్ సిటీ, దాసరి లక్ష్మి దుర్గా అపార్ట్‌మెంట్ లోని నాల్గవ అంతస్తులో 1134 చ.అ.లు ప్లింత్ ఏరియాతో రెండు బెడ్ రూమ్‌లతో గల ఆర్‌సిసి రూఫ్ నివాసిత ఫ్లాటు నెం.501 ఆస్తి శ్రీమతి లంకపల్లి సుభాషిణి గారి పేరున గలదు. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై & స్టెయిర్‌కేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై

తేది: 13.11.2024 ప్రదేశం: తాడేపల్లిగూడెం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, తాడేపల్లిగూడెం-534102